# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

O/o ది డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్,

నెం. ఇ1/797(04)/2026-PNBS/VJA, పి.యస్.బి.యస్//విజయవాడ, తేది.19.06.2026

ఏ.పి.యస్.ఆర్.టి.సి, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు మెషిన్ మరియు మనుషులను ఉపయోగించి ఊడ్చుట మరియు శుభ్రపరిచే పనుల కాంట్రాక్ట్ కొరకు, ఎ. పి. యస్. ఆర్. టి. సి, ఎయిర్ పోర్ట్స్, రైల్వే స్టేషన్స్, హాస్పిటల్స్ మరియు ఐ. టి కంపెనీ లలో మూడు(03) సం,, అనుభవం కలిగి రిజిస్టర్ కాబడిన సామాజిక సేవా సంస్థలు, లాభపేక్ష లేని సేవా సంస్థలు మరియు స్వచ్చంద సంస్థలు, మ్యాన్ పవర్ ఏజెన్సీ లు మరియు సఫాయి కర్మచారి సంఘాల నుండి టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | యూనిట్ పేరు | పని స్వభావం | నియమించ వలసిన పని వార్ల సంఖ్య | ధరావత్తు సొమ్ము (రూ.) | కాంట్రాక్ట్ కనీస విలువ | |
|---|---|---|---|---|---|---|
| | | | | | పియఫ్ కోడ్ వున్నచో (రూ.) | పియఫ్ కోడ్ లేనిచో (రూ.) |
| 1 | పియస్ బియస్// విజయవాడ | పని వివరములు:- పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో ఎరైవల్ బ్లాక్, డిపార్చర్ బ్లాక్,ఆఫీసులు, సిటీ బస్సు పోర్ట్ దాని పరిసరాలు మరియు టాయిలెట్స్ (పే & యూజ్) (ఆర్.టి.సి.హౌస్, యస్.టి.ఆర్ Admn.బ్లాక్ మినహా), పి.యస్.బి.యస్ కాన్ఫరెన్స్ హాల్, సిబ్బంది విశ్రాంతి గదులు, ఆర్.టి.సి ఆసుపత్రి (సి.బి.యస్ డిస్పెన్సరి) పి.యస్.బి.యస్ గెస్ట్ హౌస్ నిర్వహణ, బస్సు స్టేషన్ యార్డ్, డ్రైనేజిలు మరియు గార్డెన్ లతో సహ ఊడ్చుట మరియు శుభ్ర పరచుట, భూజులు కొట్టుట, ప్రతి రోజు సున్నం చల్లుటయే కాక అధికారులు ఆదేశించిన శుభ్రతకు సంభందించిన పని విషయములు. | అన్ స్కిల్డ్-104, స్కిల్డ్-03, సెమి స్కిల్డ్-03, సఫాయి కర్మచారి=04, మొత్తం=114 మంది (ఆఫ్ రిలివర్స్ 17 మందితో కలిపి) ప్రతి రోజు మూడు షిఫ్ట్ ల లో అవసరమైన మేరకు పని వారిని నియమించవలెను. | 5,00,000/- | 17,17,951/- | 17,20,721/- |

1. **కాంట్రాక్ట్ కాల పరిమితి**:-రెండు సంవత్సరములు మరియు కాంట్రాక్టర్ యొక్క సంతృప్తికరమైన పని తీరు మీద మరియొక్కసంవత్సరం పాటు పొడిగించబడును.
2. కాంట్రాక్ట్ పని విలువ ప్రాఫిట్ మార్జిన్ శాతం 0% నుండి 7% కు లోబడి టెండర్ కోట్ చేయవలెను.
3. కాంట్రాక్టర్ నియమించిన ప్రతి వ్యక్తికి కనీస వేతనము, వేతన చట్ట ప్రకారం బ్యాంక్ ద్వారా జీతములు చెల్లించవలెను.
4. పి.యఫ్, ఇ.యస్.ఐ, లేబర్ లైసెన్సు మరియు "సి" కాంట్రాక్ట్ లేబర్ (R&A) ACT,1970 (License of contractor Establishment) కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

(త్రిప్పి చూడుము)

Scanned with OKEN Scanner

నెం. ఇ1/797(04)/2026-PNBS/VJA,

5. టెండరు దారుడు కాంట్రాక్ట్ పని విలువకు తక్కువ గా కోడ్ చేయరాదు. అట్లు కోడ్ చేసిన యెడల అట్టి టెండర్ ను తిరస్కరించ బడును. సమానముగా కోట్ చేసినట్లయితే లాటరీ పద్దతి ద్వారా ఎన్నిక చేయబడును.

6. ఒక వ్యక్తి గాని/ఏజెన్సీ/సొసైటి పేరు మీద ఒక టెండర్ ఫారం మాత్రమే ధాఖలు చేయవలెను. ఒకటి కంటే ఎక్కువ టెండర్ ఫారం వేసినచో తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును.

7. కాంట్రాక్ట్ పొందినటువంటి టెండర్ దారు ప్రతి నెల కాంట్రాక్ట్ విలువ మొత్తం మీద జి.యస్.టి కట్టవలెను.

8. టెండర్ పొందిన కాంట్రాక్టర్ పనిలో నియమించే ప్రతి ఒక్కరికీ పది లక్షలు (రూ.10,00,000/-) ఇన్సురెన్స్ చేయవలెను.

9. టెండర్ ద్వారా కాంట్రాక్ట్ పొందిన వారు మూడు నెలల రెమ్యూనరేషన్ సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించవలెను.

10. టెండర్లు పొందిన ఏజెన్సీ పని చేయు కార్మికులకు జీతములు, పి. యఫ్, ఇ. యస్.ఐ తక్కువగా చెల్లించిన మరియు ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్ చెల్లించకపోయిన సెక్యూరిటీ డిపాజిట్ జప్తు చేయబడును. కాంట్రాక్ట్ ను రద్దు చెయ్యబడును.

11. క్లీనింగ్ మెటీరియల్ ఛార్జీలు టెండర్ కమిటీ నిర్ణయించిన ప్రకారము చెల్లించబడును.

12. ఎట్టి కారణము తెలుపకుండానే టెండర్ ను రద్దు పరచుటకు మేనేజ్మెంట్ వారికి పూర్తి అధికారము కలదు.

నియమ నిభందనలతో కూడిన టెండర్ దరఖాస్తులు డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, పి.యన్.బి.యస్, విజయవాడ వారి కార్యాలయము నందు **ది.24.06.2026 నుండి ది.02.07.2026** వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 04:00 గంటల వరకు అన్ని పని దినములలో దరఖాస్తు ఖరీదు రూ.1,770/- (జి.యస్.టి తో కలిపి) చెల్లించి పొందవచ్చును. ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, పి. యన్. బి. యస్, విజయవాడ **అకౌంటు నెం.41322746617** వారి పేరు మీద తీసి టెండర్ ఫారము తో జత చేయవలెను. సీలు చేసిన టెండర్ దరఖాస్తుల ను **ది.03.07.2026** తేది మధ్యహ్నం 02:00 గం,, ల లోపు డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, పి.యన్.బి.యస్, విజయవాడ వారి కార్యాలయము నందు ఏర్పాటు చేయబడిన టెండర్ బాక్స్ నందు వేయవలెను. సీలు వేయబడిన టెండర్లు అదే రోజు అనగా **ది.03.07.2026** మధ్యాహ్నం 03:00 గం,, ల కు టెండర్ దార్ల సమక్షము లో తెరువబడును.

డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్

పియన్ బియస్ ::విజయవాడ

Dy. Chief Traffic Manager

A.P.S.R.T.C.

Scanned with OKEN Scanner